సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 18 మార్చి 2025 | పేజీలు 8

## అభివృద్ధి సంస్థల కోసం

# ప్రభుత్వ స్థలాలను అన్వేషించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణకు ముందుకు వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో

మిగతా 2లో




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

- 98.41 శాతం హాజరు
- జిల్లాలో 7 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకుడు
- 6 సమస్యాత్మక కేంద్రాలలో సిటింగ్ స్క్వాడ్‌లు..



పరీక్షా కేంద్రాల వద్దకు భారీగా చేరుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

## జిల్లాలో ప్రారంభమైన

# పది పరీక్షలు



పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** నంద్యాల జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లును చేశారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును తనిఖీ చేశారు. జిల్లాలో 130 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 24,907 మంది విద్యార్థులకు గాను 24,513 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 394 మంది విద్యార్థులు గైర్హాజరాయ్యరు.

మిగతా 2లో



పరీక్షకు హాజరైన విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు 172కేంద్రాలలో సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రారంభమైన మొదటిరోజే రెగ్యులర్, ప్రైవేటు, ఏపిఓఎస్ఎస్‌కు సంబంధించి 700మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నగరంలోని కట్టమంచి రామలింగారెడ్డి, మున్సిపల్ స్కూల్ నందు చూచిరాతకు పాల్పడిన ఓ విద్యార్థినిని జిల్లా విద్యా శాఖ అధికారి శ్యామూల్‌పాల్ మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేసి డీబార్ చేశారు. విద్యార్థి కాపింగ్‌కు పాల్పడుతున్నా ఇన్విజిలేటర్ సరైన పర్యవేక్షణ లేని

మిగతా 2లో

- మొదటి రోజే 700 మంది విద్యార్థులు గైర్హాజరు
- ఇద్దరు విద్యార్థులు డీబార్
- జొన్నగిరిలో ఉపాధ్యాయుడి పై సస్పెన్షన్ వేటు
- హొళగుందలో నేల పై కూర్చొని పరీక్షలు రాసిన విద్యార్థులు



పరీక్ష అనంతరం అలింగనం చేసుకుంటున్న బాలికలు



విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

# పది పరీక్షలు ప్రారంభం



పరీక్ష కేంద్రం వద్ద గుమిగూడిన విద్యార్థులు,తల్లిదండ్రులు

- డిజిటల్ మీటర్లలోనూ అక్రమాలు
- యథేచ్ఛగా రీడింగ్ మీటర్ ట్యాంపరింగ్
- మోసపోతున్న వినియోగదారులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాల్లోని పెట్రోల్ బంకుల పై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో యథేచ్ఛగా రీడింగ్ మీటర్‌ను ట్యాంపరింగ్ చేస్తూ కొన్ని బంకుల యాజమాన్యాలు వాహనదారులను దోచుకుంటున్నాయి. గతంలో ఎన్నో సార్లు పెట్రోల్‌బంక్ నిర్వహకులు చేస్తున్న అక్రమాలను అధికారుల దృష్టికి తీసుకుపోయినా.. నామమాత్రంగా చర్యలు తీసుకోవడం ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో విచ్చలవిడిగా పెట్రోలు దోపిడీ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో డెబ్భైకి పైగానే పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో

మిగతా 6లో

## పెట్రోల్ బంకులపై

# అధికారుల పర్యవేక్షణ కరువు



# రూ.3 కోట్ల భూమి కబ్జా..

- భూమిని కబ్జా చేసిన వైసిపి నేత..
- రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి రికార్డులో భార్య పేరు చేర్చి..
- భార్య నుంచి కుమారుని పేరు మీదుగా అక్రమ రిజిస్ట్రేషన్..



మండల తహశీల్దాకు ఫిర్యాదు చేసినట్లు చూపిస్తున్న బాధితులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు జగతప్ప గారి ముక్కరన్న రూ3 కోట్ల భూమిని కబ్జా చేశాడని అంతేకాకుండా అక్రమంగా

మిగతా 2లో

## సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలు పరిష్కరించండి..

# జాప్యం చేయొద్దు..

\- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్

మిగతా 7లో

# అభివృద్ధి సంస్థల కోసం ప్రభుత్వ స్థలాలను అన్వేషించండి

(మొదటి పేజి తరువాయి)

రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కులు, కుసుమ్ కార్యక్రమం కింద విద్యుత్ సబ్ స్టేషన్లు, రియలన్స్ సంస్థ వారిచే కంప్రెస్ట్ బయోగ్లాస్ ప్లాంట్లు, స్టార్ హోటళ్లు, ఐటీఐ సంస్థల ఏర్పాటుకు డివిజన్ల పరిధిలో ప్రభుత్వ స్థలాలను అన్వేషించాలని సూచించారు. విద్యుత్ సబ్ స్టేషన్లకు 5 నుంచి 10 ఎకరాలు, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు 50 నుంచి 100 ఎకరాల స్థలాలను గుర్తించాలన్నారు. నంద్యాల జిల్లాలో రెండు స్టార్ హోటల్స్ రానున్నాయని, రెవెన్యూ ఇరిగేషన్, ఆర్అండ్బి శాఖలకు చెందిన భూములను గుర్తించాలన్నారు. స్టార్ హోటల్ నిర్మాణానికి 2 నుంచి 3ఎకరాల భూమిని గుర్తించాలన్నారు. జాతీయ రహదారి శివారు ప్రాంతాలు, లేక్‌వ్యూ, హిల్ వ్యూలతో కూడిన భూములను పరిశీలించాలని జాయింట్ కలెక్టర్‌ను సూచించారు. నంద్యాల పట్టణంలో స్టార్ హోటల్ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని నంద్యాల ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే కంప్రెస్డ్ బయో గ్యాస్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలించాలన్నారు. ఇందుకోసం రిలయన్స్ కంపెనీ బృందాలు జిల్లాకు వచ్చి స్థల పరిశీలన అంశంపై నంద్యాల ఆర్డీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐటీఐ కళాశాల ఏర్పాటు కోసం 2ఎకరాల భూమిని కేటాయించేలా స్థలాలను అన్వేషించాలన్నారు.

**లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపుకు చర్యలు తీసుకోండి :** 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీలో పేరుకునిపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ డంప్ యార్డులో పేరుకునిపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపుకు మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా అధికారులు భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 17 ఎకరాల్లో డంపింగ్ యార్డులో సుమారుగా 90వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉందని అందులో 6 ఎకరాల్లో ఉన్న చెత్తను బయో మైనింగ్ చేసి ఖాళీ భూమిగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అయితే ప్రాసెస్ చేసి వాటిని అక్కడి నుంచి తొలగించలేదన్నారు. ఇంకా 10 ఎకరాల్లో ఉన్న చెత్తను బయో మైనింగ్ ద్వారా మొత్తం తొలగించి పచ్చదనంతో ఖాళీ ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నారు. 1889లో నంద్యాల మున్సిపాలిటీ ఆవిర్భవించినప్పటి నుంచి పేరుకునిపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపు కార్యక్రమాన్ని అతిపెద్ద సవాల్‌గా తీసుకుని విజయవంతం చేసేందుకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో అనుమతులు లేకుండా నదిలోకి బోట్లు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఆర్డీవోను ఆదేశించారు. కొత్తపల్లి మండల పరిధిలో హెవీ లోడ్ వాహనాలు తిరుగుతున్న నేపథ్యంలో సంబంధిత నివేదికలు ఇవ్వాలని తెలిపారు.

# పది పరీక్షలు ప్రారంభం





హొళగుందలో నేలపై కూర్చొని పరీక్ష రాస్తున్న విద్యార్థులు, కొడుకుకు ధైర్యం చెబుతూ పరీక్షకు తీసుకొస్తున్న తల్లి

కారణంగా ఆయనను విధుల నుండి తప్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు జొన్నగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చూచిరాతకు పాల్పడిన ఓ విద్యార్థిని ఆర్‌జెడి శ్యామూల్ డీబార్ చేశారు. హొళగుంద పాఠశాలలో విద్యార్థులు నేలపై కూర్చొని పరీక్షలు రాస్తున్న ఫోటో వైరల్ కావడంతో ఆ ఫోటో ఘటన జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా దృష్టికి వెళ్లడంతో ఏ,బి సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లను పంపాతిగౌడ్, కబీర్‌లను విధుల నుంచి తప్పిస్తూ ఆర్‌జెడికి సరెండర్ చేశారు. మరోవైపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జొన్నగిరి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(తెలుగు) ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న కేశన్నను సస్పెండ్ చేస్తూ డిఈఓ ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తెలుగు పరీక్ష రోజు తెలుగు ఉపాధ్యాయుడు పరీక్ష కేంద్రంలో ఉండడానికి అనుమతి లేదని డిఈఓ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా రెగ్యులర్ విద్యార్థులు 31,461మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 30,827మంది పరీక్షలు రాయగా 639మంది గైర్హాజరయ్యారు. ప్రైవేటు విద్యార్థులు 644మంది పరీక్ష రాయాల్సి ఉండగా 579మంది పరీక్షలు రాయగా 65మంది గైర్హాజరయ్యారు. ఏపిఓఎస్ఎస్ విద్యార్థులు 25మంది రాయాల్సి ఉండగా 24మంది పరీక్షకు హాజరు కాగా ఒకరు హాజరు కాలేదు. మొదటిరోజు పశ్చిమ ప్రాంతంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు కొంతమేర విఫలమైనట్లు స్పష్టంగా కనబడుతుంది. చిన్నచిన్న ఘటనలు మినహా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అంతకుముందు ఉదయం 8గంటలలలోపే తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్ష కేంద్రాల వద్దకు తీసుకొచ్చారు. విద్యా శాఖ నిబంధనల మేరకు ప్రతి విద్యార్థిని,విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు.

## పంచాయతీ కార్యదర్శుల పనిభారం తగ్గించండి

**బనగానపల్లెరూరల్,న్యూస్:** పంచాయితీ కార్యదర్శుల పని భారాన్ని తగ్గించాలని బనగానపల్లె మండల పరిధిలో పని చేస్తున్న పంచాయితీ సెక్రెటరీలు సోమవారంనాడు ఈ.ఓ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డికి మరియు ఎంపిడిఓ రమణకు వినతీపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయితీ సెక్రెటరీలపై పని వొత్తిడి పెరిగిందని వాటి నుండి ఉపశమనం కల్పించాలని నిరంతరం ఏదో ఒక సర్వే పేరుతో పని చేయిస్తున్నారని వీటి వల్ల సెలవు దినాలు పండుగ దినాల్లో కూడా పనిచేయాల్సి వస్తుందని కనీసం కుటుంబ సభ్యులతో కలిసే సమయం కూడా లేదని దీని వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమకు వొత్తిడిని తగ్గించి పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు.



# జిల్లాలో ప్రారంభమైన పది పరీక్షలు

(మొదటి పేజి తరువాయి)

జిల్లాలో 7 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. జిల్లాలో 6 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అక్కడే సిటింగ్ స్క్వాడ్‌లను నియమించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 15 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రెడ్డి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లును పరిశీలించారు. అధనంగా 20 సిటింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. సోమవారం పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకుడు అబ్రహాం ఆళ్ళగడ్డ, శిరివెళ్ళ, నంద్యాలలోని పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నంద్యాల బాలికల ప్రభుత్వ పాఠశాలలో ఒక విద్యార్థికి 01టీ పరీక్షా పేపర్‌ను ఇవ్వాల్సి ఉండగా 03టి పరీక్షా పత్రాన్ని అందించారు. అదే పేపర్‌ను విద్యార్థి పరీక్ష రాయడం జరిగింది. విద్యార్థికి తప్పుడు ప్రశ్నాపత్రం ఇచ్చిన



విద్యార్థిని తనిఖీ చేస్తున్న దృశ్యం

ఇన్విజిలేటర్‌తో పాటు చీఫ్ డిపార్‌మెంటల్ అధికారికి షోకాజ్ నోటీసులను జారీ చేశారు. వెంటనే ఇన్విజిలేటర్‌ను అక్కడి నుంచి తప్పించారు. ప్రశ్నా పత్రాన్ని తప్పుగా ఇచ్చిన అధికారులపై శాఖా పరమైన చర్యలకు డీఈవో ఆదేశించారు. మొదటి రోజు పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎండ వేడిమి అధికంగా ఉండటంతో ఆయా



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈవో జనార్ధన్‌రెడ్డి

యాజమాన్యాలు చలవ పందిర్లను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా ఉదయం 8.45 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతి ఇచ్చారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాలకు అనుమతించారు. ప్రశ్నా పత్రాన్ని తప్పుగా ఇచ్చిన ఘటనపై రాష్ట్ర పరిశీలకుడు అబ్రహాం విచారించి బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించారు.

# రూ.3 కోట్ల భూమి కబ్జా ..

(మొదటి పేజి తరువాయి)

రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి ఫారం-33ఏ, ఫారం-42, ఫారం-54 లో తన భార్య అయిన జె.రుతమ్మ పేరును చేర్చి పట్టాదారు పాసు పుస్తకము పొంది వెంటనే తన కూమారుడు అయిన జగతప్ప గారి హనుమన్న పేరు మీదుగా అక్రమ దానమిచ్చినట్లు దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేయించాడని బాధితులు గంగులపాడు గ్రామానికి చెందిన భాదితులు కురువ కృష్ణ, కురువ సోము, పింజరీ మోదిన్ పీరాలు సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో మండల తాహాశీల్దారుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాకు పెద్దకడబూరు గ్రామ రెవిన్యూ పాలిమేర పరధిలోనే సర్వేనెంబర్ 165 నందు 2-66(య. సెంట్లు) సర్వే నెంబర్ 164 / ఏ5 నందు 1-41 య. సెంట్లు మొత్తం 3-07 సెంట్లు మా తాతలైన గంగులపాడు పెద్దలింగప్ప, ఈశ్వరప్ప పేర్ల మీద వ్యవసాయ భూమి కలదు. సదరు భూమి మాకు మా పెద్దల వలన సంక్రమించబడి వంశపార్యంపరంగా సాగుబడి చేసుకొనుచున్నాము. నేటకి 60సం,,రాల నుండి ఇప్పటి వరకు భూమి సైతం మా స్వాధీన అనుభవం సాగుబడిలో ఉందన్నారు. రెవిన్యూ రికార్డులైన ఫసలీ నెంబర్ 1405, 1410, 1411.1421 నుండి ఫసలీ నెంబర్ 1431 వరకు మా తాతలైన గంగులపాడు పెద్దలింగప్ప, ఈశ్వరప్ప పేర్లు అనుభవ హక్కుదారుల నమోదు కాబడినాయి. అయితే గత ప్రభుత్వం చేప్పట్టిన జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరీసర్వే కార్యక్రమంలో మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జగతప్ప గారి ముక్కరన్న అనేవ్యక్తి తన రాజకీయ పలుకుబడితో రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి వారిని మేనెజ్ చేసి వెబ్ ల్యాండ్ నందు మా తాతల పేర్లు తొలగించి అక్రమంగా వెబ్ ల్యాండ్ ఆన్ లైన్లో నందు తన భార్య అయిన జి. రూతమ్మ జగతప్ప గారి ముక్కరన్న పేరును నమోదు చేయించి అడంగల్ 1బి మరియు రీసర్వే పాసుపుస్తకము పొందినట్లు వారు తెలిపారు. అంతటితో ఆగకుండా తన కుమారుడైన జగతప్ప గారి హనుమన్న ముక్కరన్న అను పేరు మీదుగా అక్రమంగా (తన భార్య తన కుమారునికి భూమిని దానమిచ్చినట్లుగా) దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ కూడా చేయించినాడు. 28.05.2024 తేదీ నాడు డాక్యుమెంట్ నెం.1899/2024 అధోని సబ్ రిజిష్టర్ ఆఫీస్ నందు ఈ విషయం మాకు మా తాతల పేర్లు తొలగించి. మాపేర్లు మీదుగా వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసుకుందమని 2024 జూన్ నెలలో పెద్దకడుబూర్ మండల తహాశీల్దార్‌కి అర్జీ పెట్టుకొనగా అసలు విషయం బయట పడిందని అన్నారు. (అక్రమంగా భూ రికార్డుతారుమారు జరిగిన విషయం) అనగా వెబ్ ల్యాండ్ నందు జె.రుతమ్మ పేరు ఆన్ లైన్ లో నమోదు అయిన వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన విషయం మాకు తెలిసింది. దీంతో మా భూమి వివరములు ఎలాంటి హక్కుదార్లు కాని, అనుభవదార్లు కాని, వారసులు కాని అక్రమ భూకబ్జాదారుల పేర్లు వెబ్ ల్యాండ్ నందు నమోదు కావడంతో మాకు దిక్కుతోచని స్థితి నెలకొంది. తీవ్ర మనోవేదనకు లోనవుతున్నాం కావున తమరు దయవుంచి అసలు ఏలాంటి హక్కుదార్లు కానీ, అనుభవదార్లు కాని, వారసులు కాని మా భూమికి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై వి.ఆర్.ఓ. ఆర్.ఐ. తహాశీల్దార్ గార్లు కనీసం ఫీల్డ్ ఎంక్వర్ చేయకుండా రిసర్వే సమయంలో మాకు నోటీసులు తెలుపకుండా ఎలా వేరే వ్యక్తుల పేర్లు నమోదు చేసారో రీసర్వే అధికారుల పై చర్యలు తీసుకోవాలని అలాగే భూ కబ్జాకు పాల్పడిన అక్రమ వెబ్ ల్యాండ్ నందు తన భార్య పేరును ఎక్కించి అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన జగతప్ప గారి ముక్కరన్న. భార్య రూతమ్మ. కుమారుడైన జె. హనుమన్న అను భూకబ్జాదారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని. అలాగే వీరుముగ్గురు పేర్లను ఆన్ లైన్‌లో నందు తొలగించి వీరు చేసుకున్న అక్రమ రిజిస్ట్రేషన్ సైతం రద్దుపరిచి మాకు న్యాయం చేకూర్చాలని వారు మండల తాహాశీల్దారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను కోరారు.

## రైతులు సబ్సిడీని వినియోగించుకోవాలి

**– టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**

వ్యవసాయ పనిముట్లపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని ప్రతి రైతు వినియోగించుకోవాలని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వ్యవసాయ శాఖలో రైతులకు వ్యవసాయ పనిముట్లు, చేతి పంపులు, పెట్రోలు పంపులు, ట్రాక్టర్ ఇంప్లిమెంట్, పవర్ కిల్లర్ వంటి వాటిపై సబ్సిడీతో కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తుందన్నారు. ప్రతి చిన్న, సన్నకారు రైతులు గ్రామాల్లో ఉన్న వ్యవసాయ అధికారికి, మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తులు అందించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఏలాంటి సబ్సిడీ ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారంటూ, తెలిపారు.

# పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా ఉండకూడదు

### – రూరల్ సిఐ సుబ్రమణ్యం



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** 10వ తరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతరులు గుంపులుగా ఉండకూడదని నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను ఎస్సై లక్ష్మీనారాయణతో కలిసి సిఐ పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రశాంత వాతావరణం కల్పించాలని అన్నారు. పరీక్ష మొదలైన రోజు నుంచి చివరి రోజు వరకు గట్టి బందోబస్తు ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అందుబాటులో ఉండే జిరాక్స్ షాపులు పరీక్షలు పూర్తయ్యే వరకు మూసివేయాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ (163 బిఎన్ఎస్ఎస్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలల్లో పోలీసులు, మహిళా పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈఓ-1 మద్దిలేటి, ఎంఈఓ-2 శ్రీనివాసులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 220 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 3 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 210 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

- మొదటి రోజు 15 మంది విద్యార్థులు గైర్హాజరు
- మండలంలో మూడు కేంద్రాలలో పరీక్షలు
- హాల్ టికెట్ల నోటిసు బోర్డు లేక బండి ఆత్మకూరు విద్యార్థుల అవస్థలు



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :**పదవ తరగతి పరీక్షలు మండల వ్యాప్తంగా సోమ వారం ప్రారంభమైనాయి.మూడు పరీక్ష కేంద్రాలలో 524 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర య్యారు.15 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్య శాఖ అధికారులు యశోద,మోహన్ రెడ్డి లు తెలిపారు. బండి ఆత్మకూరు పరీక్ష కేంద్రం వద్ద సోమవారం నాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఉదయం గం 8.45 లకు పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. పాఠశాల ఆవరణంలో పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు నంబర్లు సూచించే గదులు నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడంలో విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నోటీస్ బోర్డ్ లేకపోవడంతో ఏ గదులలోకి వెళ్లి పరీక్షలను రాయాలో అర్థం కాక విద్యార్థులు తికమక పడుతూ అధికారులు పై తల్లి తండ్రులు అసహనం వ్యక్తం చేశారు. అసలే పరీక్షల భయంతో పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులకు హాల్ టికెట్లకు సంబంధించిన నోటీసు బోర్డులు కనపడకపోవడం దిక్కు తోచక పాఠశాల బయట పడిగాపులు కాశారు.విషయం తెలుసుకున్న మండల విద్య శాఖ అధికారి యశోద సంబంధిత పరీక్ష కేంద్రాల సూపర్ ఇండెంట్ అధికారితో మాట్లాడి సమస్యను పరిశరించారు. ఇదిలా ఉండగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షనును అమలు చేస్తున్నట్లు బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు సంత జూటూరు పరీక్ష కేంద్రం వద్ద ఇరువురు పోలీసులను ఒక మహిళ కానిస్టేబుల్ బందోబస్తుగా నియమించినట్లు ఎస్సై వివరించారు సంత జూటూరు తో పాటు బండి ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాల వద్ద కూడా ఇదేవిధంగా పోలీసులను నియమించడం జరిగిందని ఎస్ఐ వివరించారు

# ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

### – 12 మంది విద్యార్థులు గైర్హాజరు




**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం మండలంలోని తిమ్మాపురం ఆదర్శ పాఠశాల, గాజులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, క్రీస్తు జ్యోతి ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించారు. మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తన సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించామని ఎంఈఓ రామసుబ్బయ్య పేర్కొన్నారు. మొదటి రోజు 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో 260 మంది, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది, క్రీస్తు జ్యోతి పాఠశాలలో 160 మంది పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

# ఎమర్జెన్సీ విభాగంలో.. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

### – సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు


తనిఖీ చేస్తున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎమర్జెన్సీ విభాగాలకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు ఓపి విభాగాలు క్యాజువాలిటీ,సైకియాట్రి,డెంటల్, మెడికల్ ఓపి,సర్జికల్,డెర్మటాలజీలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ విభాగంలో తనిఖీ సమయంలో విధి నిర్వహణ లేని అసిస్టెంట్ ప్రొఫెసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ మరియు జనరల్ సర్జరీ విభాగపు అసిస్టెంట్,ప్రొఫెసర్‌కు మెమో జారీ చేసినట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రిలో పలు విభాగాలలో ఈ హాస్పిటల్ ఇంప్లిమెం టేషన్ పనితీరు గురించి ఆరా తీశారు. ఆసుపత్రి ఆవరణలోని పేషెంట్ల రద్దీ దృష్ట్యా అదనంగా మరొక ఓపి కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా శివబాల, నగాంజన్,డా కిరణ్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో మండలంలోని హరివరం, మాయలూరు, బోడెమ్మనూరు, ఉయ్యాలవాడ, గుండ్లగుర్తి జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి 241 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నట్లు పరీక్షల చీఫ్ నరసింహులు, డిపార్ట్‌మెంట్ అధికారి సుధాకర్‌రావు తెలిపారు. మొదటి రోజు 7 మంది రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేటుగా పరీక్షకు హాజరవుతున్న ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు వారు తెలిపారు. ఉయ్యాలవాడ ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రంజాన్ సందర్భంగా చీరలు పంపిణీ


మహిళలకు చీరెలు అందిస్తున్న దాత జాకీర్, ముస్లిం సోదరులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లింలకు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుందని హైదరాబాద్‌కు చెందిన ఇస్మాయిల్, ఆయన కుమారుడు జాకీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక జామియా మజీద్‌లో రూ.70వేలతో పలు కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా జామియా మజీద్ అధ్యక్షుడు మస్తాన్‌ఖాన్, సెక్రటరీ మహబూబ్‌సాహెబ్, టిడిపి నాయకుడు ఖాజాపీర్, హాఫీజ్‌మహబూబ్‌సాహెబ్‌ల చేతుల మీదుగా పేద ముస్లిం మహిళలకు చీరలు, పించన్లు పంపిణీ చేశారు. అలాగే 25 మందికి పించన్లు, పండుగ ఖర్చులకు ఆర్థికసాయం అందజేశారు. 30మంది మదరసా బాలురకు దుస్తులు, 25 మంది బాలికలకు స్కార్ఫ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహబూబ్‌భాష తదితరులు పాల్గొన్నారు.

# సంతకం పెట్టారు..నోటిఫికేషన్ మరిచారు..!

### – డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం రోజున మొదటి సంతకం డిఎస్‌సిపై పెట్టి నోటిఫికేషన్ ఇవ్వడం మరిచిపోయారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. సోమవారం డిఎస్‌సి విడుదల చేయాలని కోరుతూ కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం డిఎస్‌సి అభ్యర్థులను మోసం చేసిందని,కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టాక ఆ సంగతే మర్చిపోయిందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రితో పాటు విద్యా శాఖ అధికారులు స్పందించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామన్నారు. నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించేంత వరకు ఏఐవైఎఫ్‌గా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్,జిల్లా సహాయ కార్యదర్శులు బిసన్న,రాజీవ్, రాజు, జిల్లా సమితి సభ్యులు రాజు,జాఫర్,వినోద్,నగర అధ్యక్షులు నాగరాజు,నగర నాయకులు కృష్ణ, శ్రీకాంత్, చంటి,మధు, శీను,శివ, రవికుమార్, ప్రభాకర్,నబీ,హసన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలి గ్రామ పంచాయతీకి పెరిగిన ఆదాయం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయితీ కార్యాలయంలో 2025-2026 సంవత్సరానికి గాను ప్యాపిలి మేజర్ గ్రామపంచాయితీ డైలీ మార్కెట్ వేలంపాటలు సోమవారం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈఓఆర్‌డి బాల కృష్ణ, ఈఓ శివశంకర్‌గౌడ్‌లు వేలం పాటలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వం తరపున వేలం పాట రూ.9,90,000లుగా అధికారులు నిర్ణయించారు. మొత్తం ఐదుగురు వేలం పాట దారులు రూ.8లక్షలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. హోరాహోరిగా జరిగిన వేలం పాటలో తెలుగుదేశం పార్టీ మద్దతు దారుడు నడిగడ్డ నాగేంద్ర రూ.11,48,000లకి వేలం పాటను దక్కించుకున్నారు. గతంలో రూ.8,41,000లు వేలం జరగగా, ఈ ఏడాది గ్రామ పంచాయితీకి రూ.3,07,000లు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో వసతుల కల్పన

### – నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో వివిధ కాలనీల్లో మౌలిక వసతు లను ప్రాధాన్యత క్రమంలో కల్పిస్తామని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 12అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ యన్ చిన్నరాముడు,ప్రజా రోగ్య అధికారి డాక్టర్ కె విశ్వేశ్వర్‌రెడ్డి,ఎస్ఈ రాజశేఖర్,సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్,ఎంఈ సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్, వాజిద్,టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు


హోటల్ యజమానితో మాట్లాడుతున్న అధికారులు

**బండి ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** చిన్న పిల్లలతో ఎవరైనా పనులు చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని చైల్డ్ లేబర్ ఆఫీసర్లు సమీర్, సారా మార్గరేట్‌లు తెలియజేశారు. సోమవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరులో అంగన్‌వాడీ వర్కర్‌లతో వారు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ లేబర్ ఆఫీసర్లు మాట్లాడుతూ చిన్న పిల్లలతో హోటళ్లు, కిరాణం దుకాణాలు, మెకానిక్ షెడ్లు, ఇతర ఏ పనుల్లోనైనా వారితో పనులు చేయిస్తున్నట్లు తెలిస్తే సంబంధిత యజమానులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ ఆనందమ్మ, తదితరులు పాల్గొన్నారు.




- స్వాధీనం చేసుకోని పాలిటెక్నిక్ అధికారులు..
- ఆరు నెలల క్రితమే నిర్మాణం పూర్తి
- దాదాపు రూ.ఆరున్నర కోట్లతో నిర్మాణం ..
- కళాశాలకు స్థలదానం చేసిన నాగిరెడ్డి,సంజీవరెడ్డిలు..

### ప్రారంభానికి నోచుకోని..

# పాలిటెక్నిక్ భవనం

**ఆలూరు,మేజర్ న్యూస్**

ఆలూరు పట్టణంలో వైఎస్సార్‌హాయంలో నూతన పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయ్యిది.అయితే తరగతులు ప్రారంభానికి భవనాలు లేకపోవడంతో ఆలూరు బాలుర.1 పాఠశాలలో నాలుగు గుదులను తీసుకొని తరగతులు ప్రారంభించారు.నాటి నుండి నేటివరకు పాలిటెక్నిక్ కళాశాలను ఆ ఇరుకు గుదుల్లో నడుపుతున్నారు.అయితే కళాశాల అద్యాపకులు, విద్యార్థులు, పాత్రికేయుల కోరిక మేరకు అగ్రహారం, కోడుమూరుకు చెందిన నాగిరెడ్డి,సంజీవరెడ్డిలు కళాశాల భవన నిర్మాణానికి దాదాపు 5 ఎకరాలు స్థలదానం చేశారు.దీంతో ప్రభుత్వం నూతన కళాశాల భవన నిర్మాణాలకు 6.50 కోట్లు నిధులు మంజూరు చేయడంతో కాంట్రాక్టరు గత రెండేళ్లుగా పనులు చేపట్టి నిర్మాణం పూర్తి చేశారు.నిర్మాణం పూర్తి అయినా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కళాశాలను స్వాదీనం చేసుకోవడం లేదు.గత ఆరు నెలల క్రితమే కాంట్రాక్టరు సంభందింత కళాశాల యాజమాన్యానికి వివరించినా వారు స్పందించకపోవడంతో సెక్యూరిటిని పెట్టి కళా శాలను భద్రంగా చూస్తున్నారు.అయితే ఇన్నాళ్లు భవనా లు లేక కొట్టుకుంటున్న అధికారులు ఇప్పుడు భవనాలు సిద్ధం అయినా ఎందుకు కళాశాలలోకి వెళ్లడం లేదో అర్థం కావడం లేదు. గతంలో కళాశాల దూరంగా ఉన్నా ఇప్పుడు కళాశాల చుట్టుపక్కల ప్రాంతం అంతా రియల్ ఎస్టేట్‌లతో నిండిపోయింది. అందునా గుంతకల్లు రోడ్డు లో ఉన్నందున విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేవు. అయితే ప్రస్తుతం ఉన్న నూతన కళాశాలలో విద్యార్థులు చదువులకు ఎలాంటి ఆటంకాలు లేవని ఇలాగే కళాశాలను వదిలితే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని కావున సంభందిత అధికారులు కళాశాలను స్వాదీనం చేసుకొని మిగిలిన పనులు ఏవైనా ఉంటే పూర్తి చేసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుడా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భవనంలో కొన్ని పనులు మిగిలిపోయాయి.. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చన్నప్పరెడ్డి.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సంభందించి 8 కోట్ల వరకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా ప్రభుత్వం విధించిన జిఎస్టిల వల్ల 6.1 కోట్లకు పనులు చేపట్టారు.అయితే పెరిగిన జిఎస్టిల వల్ల కొన్ని పనులు ఆగిపోయాయి.సమస్యను ఉన్నతాధికా రులకు తెలిపి కళాశాల ను స్వాదీనం చేసుకుంటామని తెలిపారు.

**ప్రభుత్వ నిధులు మేరకు పనులు పూర్తి చేయించాం.. మహేష్ ఇంజనీరు.**

ఆలూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ప్రభుత్వం అందించిన నిధులు దాదాపు 6.1 కోట్ల వరకు కాంట్రాక్టరుతో పనులు పూర్తి చేయించామన్నారు.ప్రభుత్వం అదనపు జిఎస్టిల వల్ల నిధులలో కోత పడిందని దానికోసం అదనపు నిధులు కోసం ప్రభుత్వానికి విన్నవించాము.నిధులు మంజూరు అయితే మిగిలిన చిన్నచిన్న పనులు పూర్తి చేస్తామన్నారు.కళాశాల యాజమాన్యానికి కాలేజిని స్వాదీన పరచడానికి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పెట్టామని అన్నారు.

## పది పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉందని, ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్ష కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం,పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ ఆయా స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్ని ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండ చర్యలు చేపట్టామన్నారు. సెల్‌ఫోన్లు,స్మార్ట్ వాచ్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా,సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారన్నారు.

## జగనన్న కాలనీలో ప్లాట్లకు నెంబర్లు వేయాలి




**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో రెండో విడతలో గత ప్రభుత్వంలో ప్రజలకు జగనన్న కాలనీలో పట్టాలు ఇచ్చి ఏర్పాటు చేసిన లేఔట్లకు నెంబర్లు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి నాగన్న అన్నారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం నన్నూలు గ్రామంలో సిపిఎం పార్టీ నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షతన ప్లాట్లకు నెంబర్లు వేయాలని ప్లాట్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండో విడతలో ఇంటి స్థలాలు ప్రభుత్వం లేఔట్లు,రోడ్లు వేసి నంబర్ రాళ్లు పాతి పట్టాలు మంజూరు చేశారని అంతలోగ ఎన్నికల కోడ్ రావడంతో ప్లాట్లకు నంబర్లు వేయకుండ వదిలేశారన్నారు. గత రెండు,మూడు నెలలుగా మండల సర్వేయర్ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేశారని అయితే సోమవారం ఉదయం ప్లాట్లకు నెంబర్లు వేస్తామని చెప్పడంతో పట్టాలు పొందిన లబ్దిదారులు ఎండలో ఎదురుచూశారని ఎంత ఎదురుచూసినా మండల రెవెన్యూ అధికారులు,మండల సర్వేయర్‌లు రాలేదని మండిపడ్డారు. అధికారులు ఈ విధంగా చేయడం సరైంది కాదన్నారు. ఈ నెల 24వ తేదీలోపు ప్లాట్లకు నెంబర్లు వేయాలని లేనిపక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వలి,ఆకుల మధు,బొజ్జన్న, జగన్నాథం,చాంద్,నారాయణ,మున్నా, మధుమోహన్, జలీల్,లబ్దిదారులు తదితరులున్నారు.

## తల్లిదండ్రులు పిల్లలలో ఉన్న ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు తమ పిల్లలలో ఉన్న ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి వారిని సరైన మార్గలలో నడిపితే వారి ముందు జీవితం ఎంతో ఆనందకరంగా ఉంటుందని ఎం గీతాశ్రీ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పడిదంపాడు రోడ్డులోని రవీంద్ర గ్లోబల్ స్కూల్‌లో లిటిల్ సిఇఓస్-అర్జెఎస్‌కోడ్‌ప్రెన్యూర్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్కూల్ చైర్మన్ జి వంశీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం గీత్రాశీ హాజరై జ్యోతి ప్రజ్వళన చేశారు. ఈమె తెలంగాణ రాష్ట్రంలోని ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఏపి, తెలంగాణలో 25సం॥లు అనుభవం గల ఎం గీతాశ్రీ



**జ్యోతి ప్రజ్వళన చేస్తున్న గీతాశ్రీ**

ఎంఎస్‌ఎంఇ పని తీరును గొప్ప నిపుణులు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం చిన్నారులలో వ్యాపార నైపుణ్యాలు,నాయకత్వం, సృజనాత్మకతను పెంచడంలో ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. చిన్నవయసులోనే విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలు నేర్పితే వీరు పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రవీంద్ర గ్లోబల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం చైర్మన్ వంశీధర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో చిన్నారులు సొంత ఆలోచనలతో వివిధ రకాల వ్యాపారాలకు అంకురార్పణ గావించి గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఈ కార్యక్రమం బలమైన పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఈఓ సుప్రియ, ప్రిన్సిపల్ ముంతాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెట్కూరు సిఈఓ వేణుగోపాల్‌ను కలిసిన కురువ సంఘం నాయకులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కురువ సంఘం నాయకులు సోమవారం స్థానిక కల్లూరు ఎస్టేట్‌లోని సెట్కూరు కార్యాలయంలో సెట్కూరు సిఈఓ డా. వేణుగోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి, ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయులు, వెంకటేశ్వర్లు, పాల సుంకన్న,హరిదాసు, కోశాదికారి కెసి నాగన్న,జిల్లా నాయకులు పుల్లన్న,బిసి తిరుపాల్, పండిపాడు భీష్ముడు,అల్లూరు వెంకటేశ్వర్లు సెట్కూరు సిఈఓ వేణుగోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా,పూలబొకెతో సత్కరించి భక్త కనకదాసు మొమెంటోను అందచేశారు.



## సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ డివైస్‌లు పంపిణీ



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి మంత్ర బయోమెట్రిక్ డివైస్‌లు మండలంలోని అన్ని సచివాలయాలకు కర్నూలు ఎంపిడిఓ జి రఘునాథ్ సోమవారం పంపిణీ చేశారు. కర్నూలు మండల పరిషత్తు కార్యాలయం నందు సచివాలయ సిబ్బంది అందరికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఇకపై పెన్షన్ మంత్ర బయోమెట్రిక్ డివైస్ సహాయంతోనే చేపట్టవలసి ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.

## కోడుమూరు కోఆర్డినేటర్‌గా అనంతరత్నం మాదిగ నియామకం

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా అనంతరత్నం మాదిగను నియమించారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ నామీద నమ్మకంతో కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డికి, ఈ పదవికి సహకరించిన పిసిసి ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసరెడ్డి,నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు,మాజీ డిసిసి అధ్యక్షులు బాబురావు,నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



## 23న సర్వసభ్య సమావేశం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 23వ తేదీన కల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం ఎంపిపి బోయ శారత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ జిఎన్‌ఎస్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,పంచాయతీ సెక్రటరీలు,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.



# మారెమ్మవ్వ దేవరకు సర్వం సిద్ధం

మండల పరిధిలోని గద్దరాళ్ల గ్రామంలో కొలువైన మారెమ్మవ్వ దేవరను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తాదుల సమక్షంలో నేడు మంగళవారం నుండి గురువారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రతి మూడేళ్లకోసారి అత్యంత వైభవంగా జరుగనున్న మారెమ్మవ్వ దేవరకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ,కర్నాటక, తమిళనాడు,మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి లక్షలాది సంఖ్యలో భక్తాదులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారు. టిటిడి వారి సహకారంతో మారెమ్మవ్వ గుడిని నూతన హంగులతో చేపడుతున్న నిర్మాణ పనులు నామమాత్రంగా జరుగుతున్న కారణంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచాయి. ఈ యేడాది కూడ అధిక సంఖ్యలో భక్తులు వస్తారని కావున భక్తులకు ఎటువంటి అవాంతరాలు,ఇబ్బందులు తలెత్తకుండా దేవదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టారు. దేవర సమయం సమీపిస్తుండటంతో ప్రస్తుతం దేవాలయం దగ్గర కావాల్సిన పనులు తాత్కాలికంగా ముమ్మరంగా చేపడుతున్నారు. అదే విధంగా భక్తులను అదుపు చేసేందుకు పోలీసు,రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారుల సహకారంతో ముందుకెళ్లాలని ప్రణాళికలు చేస్తున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా పల్లెదొడ్డి భోనాలు :** మారెమ్మవ్వకు అత్యంత ఇష్టమైనవి భక్తాదుల బోనాలు ఇందులో తమ పుట్టినిల్లుగా చెప్పుకునే పల్లెదొడ్డి గ్రామం నుండి తమ భక్తాదులు ఉపవాస దీక్షతో మొక్కులు చెల్లించుకునేందుకు ఒకే సమయంతో వంద లాది బోనాలతో వస్తున్న సమయంలో మారెమ్మ దేవత దేవాలయం వెనుక బాగంలో ఉన్నటువంటి ఓ కొండపై గద్ద రూపంలో చూస్తూ పులకించి పోతోందని అంతే కాకుండా అమ్మవారు చాలా మంది భక్తులకు గద్ద రూపంలో దర్శనమిస్తుందని కాబట్టి ఆ ఏక సమయంలో లక్షలాది మంది భక్తాదులు సాయంకాలం 5గంటల సమయంలో పల్లెదొడ్డి బోనాలతో పాటు గద్ద రూపం లో దర్శనిమిచ్చే అమ్మవారి వైపు ఆసక్తిగా చూస్తూ భక్తిని చాటుకోవడంతో పల్లెదొడ్డి బోనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

**భక్తాదులు సహకరించాలి : సిఐ వంశీనాథ్** గద్దరాళ్ల మారెమ్మ దేవరకు పలు రాష్ట్రాల నుండి భక్తులు తరలి వస్తారు. కావున ప్రజలు, భక్తాదులు పోలీసు సిబ్బందికి సహకరించాలని సిఐ వంశీనాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవర సందర్భంగా దేవనకొండ నుండి గద్దరాళ్ల వరకు వాహనాల రాకపోకల సమయంలో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు తలెత్తకుండా గ్రామంలోకి వాహనాలకు అనుమతులు లేకుండా గ్రామం బయట నుండి వెళ్లే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అంతే కాకుండా దేవర ఉత్సవం ముగిసే వరకు పై అధికారుల ఆదేశాల మేరకు దాదాపు వంద మందికి పైగా ఇబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా దేవర సందర్భంగా ఎవరైనా అనవసమైన ఘర్షణలు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దేవనకొండ మేజర్ న్యూస్ :



## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన నంద్యాల ఎస్పీ



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో సోమవారం నుంచి మొదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్దగల భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. పరీక్షలు జరిగే తీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు నిర్దేశించిన సమయంలోపు రావాలని, వారిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్స్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఇంటర్‌నెట్ జిరాక్స్ సెంటర్లు తెరవకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున విద్యార్థులను, విధుల్లో ఉన్న సిబ్బందిని తప్ప ఎవరినీ అనుమతించరాదని అన్నారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్ కెమోరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అప్రమత్తంగా ఉండి డ్యూటీలు నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట టూటౌన్ సీఐ కంబగిరి రాముడు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు

**– 6వ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి**




మాట్లాడుతున్న జడ్జి పాండురంగారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని 6వ అదనపు జిల్లా జడ్జి పి పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం పంచలింగాల గ్రామం నందు ప్రభుత్వ మైనార్టీ బాలికల, గురుకుల పాఠశాలలో ఫోక్సో యాక్ట్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు,మహిళలకు ఫోక్సోయాక్ట్‌పై అవగాహన కల్పించారు. అలాగే ఫోక్సో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టు కలదని ఆయన తెలిపారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ విజయలక్ష్మి,టీచర్స్ అనురాధలు పాల్గొన్నారు.

## పది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి – ఫిరోజ్



మాట్లాడుతున్న ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఈనెల17 సోమవారం నుంచి ఏప్రిల్ 1 వరకు జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ఆల్‌ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తేవాలని ఆయన కోరారు. సమయానికి పరీక్షా కేంద్రాలకు వెళ్ళాలని, ఆర్టీసీ అన్ని సెంటర్లకు సర్వీసులు నడుపుతున్నారని అన్నారు.

## క్లస్టర్ యూనివర్సిటీని అభివృద్ధి చేద్దాం

**– ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు**



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** క్లస్టర్ యూనివర్సిటీ అంటేనే ప్రత్యేక యూనివర్సిటీ అని దీనిని అందరు కలిసి అభివృద్ధి చేద్దామని క్లస్టర్ యూనివర్సిటీ నూతన ఇంచార్జ్ వీసిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. సోమవారం యన ఇంచార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, ప్రిన్సిపల్స్,డీన్స్, అధ్యాపకుల సమావేశంలో ఇంచార్జ్ వీసీ మాట్లాడుతూ న్యాక్ అక్రిడిటేషన్,ఐక్యూఎసి సెల్, కార్యాచరణ ప్రణాళిక, పరిశోధన కార్యకలాపాల గురించి ముఖ్య సూచనలు చేశారు. యూనివర్సిటీని మరింత అభివృద్ధి దిశగా తీసుకుపోవడం కోసం టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## రెండవ రోజు కొనసాగిన తెప్ప తిరునాళ్ళు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో 11 రోజులపాటు జరిగిన బ్రహ్మోత్సవాల్లో అలసిపోయిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మ వార్లు సేద తీరేందుకు తెప్ప తిరణాళ్లు నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఉత్సవమూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి,శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను అభిషేకించారు. అనంతరం పట్టు వస్త్రాలు పూలమాలతో అలంకరించి ఊరేగింపుగా ఆలయ సమీపంలో ఉన్న కోనేరు వద్దకు స్వామివారు వేంచేశారు. ఉత్సవమూర్తులను కోనేరులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పలో ఆశీనులను చేసి కోనేరులో విహరింపజేశారు. అహోబిల మఠం పీఠాధిపతి స్వామి తెప్పోత్సవంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తెప్పోత్సవాన్ని తిలకించారు. ఈ తెప్పోత్సవాలు జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సభ్యులు వైకుంఠం, మనియార్ / అడ్మిని స్ట్రేట్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.

సూర్య

మంగళవారం | 18 మార్చి 2025

# విత్తన ధృవీకరణ అధికారులు క్షేత్రస్థాయిలో విత్తనాలను పరిశీలించాలి

**రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందించాలి**

**ఆంధ్రప్రదేశ్ విత్తన ధృవీకరణ సంస్థ సంచాలకులు డాక్టర్ వై. సతీష్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** విత్తన ధ్రువీకరణ అధికారులు క్షేత్రస్థాయిలో విత్తనాలను పరిశీలించి రైతంగానికి నాణ్యమైన విత్తనాలను అందించాలని ఆంధ్రప్రదేశ్ విత్తన ధ్రువీకరణ సంస్థ సంచాలకులు డాక్టర్ వై సతీష్ విత్తన ధ్రువీకరణ అధికారులకు సూచించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ విత్తన ధ్రువీకరణ సంస్థ సంచాలకులు డాక్టర్ వై సతీష్ నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా మహానంది మండలం తమ్మడపల్లి గ్రామంలో మరియు నందిపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా ఆర్ ఎన్ ఆర్ 15048,బి పి టి -5204, ఎన్ డి ఎల్ ఆర్ -7, విత్తన ఉత్పత్తికి సంబంధించిన వరి వంగడాలను తనిఖీలు నిర్వహించారు. అనంతరం రైతులతో మరియు విత్తన ఉత్పత్తిదారులతో ముఖాముఖి సంభాషిస్తూ పంట సమయంలో కేలీలను గుర్తించి వాటిని నివారించి అత్యధికపంటదిగుబడికి ప్రధానమైన చర్యలను తీసుకోవాలని వారు కోరారు.అంతేకాకుండా విత్తన ధ్రువీకరణ అధికారులు క్షేత్రస్థాయిలో విత్తనాలను పరిశీలించి రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందే విధంగా సహాయపడాలని విత్తన ధ్రువీకరణ అధికారులకు డైరెక్టర్ వై సతీష్ సూచించారు అనంతరం నంద్యాల లోని విత్తన ధ్రువీకరణ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విత్తన ఉత్పత్తిదారులతో మాట్లాడారు వారి యొక్క వినతులను స్వీకరించివిత్తన ఉత్పత్తిలో నూతన విధానాలను తెలుసుకోవలసిన తగు జాగ్రత్తలు డైరెక్టర్ డాక్టర్ వై సతీష్ సూచించారు ఈ పర్యటనలో జాయింట్ డైరెక్టర్ సి యచ్ రాధిక, సి ఎస్ సి ఓ విశ్వనాథ్ మరియు నంద్యాల జిల్లా సీనియర్ సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్, లక్ష్మీ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**గంట ముందు గానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు**

**క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోకి పంపించిన సిబ్బంది**

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేములలో పదో తరగతి పరీక్షలు రెండుసెంటర్లలో ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు వెంట తల్లి తండ్రులు పిల్లల్ని తీసుకొని పరీక్ష కేంద్రాలకు వచ్చారు. తొలిరోజు కావడంతో పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే విద్యార్దులు కేంద్రాలకు చేరుకున్నారు.9గంటలకు విద్యార్దులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించారు. ఎటువంటి ఎలాక్ట్రానికి పరికరాలు లోపలికి అనుమతించలేదు. విద్యార్దులు తోటి విద్యార్దులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. గడివేములలో జడ్పీహెచ్ పాఠశాల, ఆదర్శ పాఠశాలలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. అందులో జడ్పీహెచ్ పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 207 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఒక్కొక్క సెంటర్లో ఒక్కొక్క విద్యార్థి



గైర్హాజరు అయ్యారని ఎంఈఓ మేరీ సునీత తెలిపారు. గడివేముల లోని మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రం లో ఎగ్జామ్స్ చీఫ్ ప్రతాప్ పరిరక్షణలో, జడ్పీహెచ్ స్కూల్ ఎగ్జామ్ చీఫ్ విక్టర్ ఇమ్మానియేల్ పరిరక్షణలో జరిగాయి. పరీక్ష కేంద్రాలు వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఎగ్జామ్ హాలు కేంద్రం వద్ద ఎవరైనా సంచరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెట్రోల్ బంకులపై అధికారుల పర్యవేక్షణ కరువు

(మొదటిపేజి తరువాయి..)

13కుపైగా పెట్రోల్ బంక్‌లు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో మిగతా పెట్రోల్ బంక్‌లున్నాయి. రోజుకు పెట్రోల్ 1.30 లక్షల లీటర్లు, డిజిల్ 1 లక్ష లీటర్లు విక్రయిస్తున్నారు. వీటిని పౌరసరఫరాల శాఖ, తూనికలు, కొలతలశాఖ, రెవెన్యూ విభాగాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. తహశీల్దార్లు, ఆర్‌డిఒలు తరచూ తనిఖీలు చేయాల్సి ఉండగా వారు ఇతర కార్యకలాపాల్లో నిమగ్నమవుతూ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కనీస సౌకర్యాలు, కల్తీ వంటి వాటిపై నిఘా ఉసే లేదు. దీంతో నిబంధనలు నీటిమీద రాతలుగా మారుతున్నాయి.

**డిజిటల్ మీటర్లలోనూ అక్రమాలు :** ప్రతి బంక్‌లో డిజిటల్ మీటర్లలోనూ అవకతవకలు ఉన్నట్లు కొనుగో లుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పెట్రోల్, డీజిల్ పోయించుకునేందుకు బంక్ వద్దకు వెళ్లినప్పుడు నిర్ణీత రుసుము 10 పైసలు మొదలుకుని 50 పైసల వరకు తక్కువకు మీటరు నిలిపివేస్తున్నారు. ఇలా చిల్లర పేరిట నెలకు సుమారు రూ.10 లక్షల వరకు వినియోగదారులు నష్టపోతుండడం గమనార్హం. డిజిటల్ మీటర్లలోనూ ఆక్రమాలు చోటు చేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. సాఫ్ట్‌వేర్‌లో మార్పుల కారణంగా రూ.100, 200 చొప్పున కొనుగోలు చేసే వారు సైతం రూ.3 నుంచి రూ.5 చొప్పున నష్టపోతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా లీటర్లలో పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలులో వంద మిల్లీ లీటర్ల వరకు తక్కువగా వస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నా యి. డిజిటల్ మీటర్ల బిగింపులోనూ తూనికలు, కొలతల శాఖ అధికారులు యాజమాన్యాలు మరింత దృష్టి సారించాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు మృగ్యం :** జిల్లాలోని చాలా పెట్రోల్ బంక్‌ల్లో కనీస సౌకర్యాలు ఎక్కడా కానరావడం లేదు. నిబంధనల ప్రకారం తాగునీరు, గాలినింపే యంత్రం, మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలి. విశ్రాంతి తీసుకునేందుకు వసతి ఏర్పాటు చేయాలి. ఈ మేరకు సెస్ వసూలు జరుగుతోంది. వాహనాలకు ఉచితంగా గాలి నింపే పరికరాలు తప్పనిసరి. టైర్‌లలో గాలి ఒత్తిడి సరిగ్గా లేకపోవడంతోనే ఇంధనం అత్యధికంగా వినియోగం అవుతుంది. డిజిటల్ మీటర్లను అన్ని బంక్‌ల్లో బిగిం చాలని చమురు సంస్థలు గతంలోనే ఆదేశించినా ఇంకా కొన్ని బంకుల్లో పూర్తి స్థాయిలో డిజిటల్ మీటర్లను బిగించలేదు. 24 గంటలు బంకులు నిర్వహించాల్సి ఉండగా ఎక్కడ అమలు కావడం లేదు.

**ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు :** తూనికలు, కొలతలశాఖ అధికారులు ప్రతి సంవత్సరం తూకాలను పరిశీలించి సీల్ చేస్తారు. కంపెనీల ప్రతినిధులు కూడా కొలతలను పరిశీలించాలి. అన్ని పెట్రోల్ బంక్ల్లో డీలర్ పేరు, ఫోన్ నెంబర్, డిఎస్ఒ, వారి సెల్‌ఫోన్ నెంబర్లు, వెబ్‌సైట్ అడ్రస్, టోల్‌ఫ్రీ నెంబర్ వినియోగదారులకు కనిపించేలా ఉండాలి. అన్ని బంక్‌ల్లో హైడ్రోమీటర్, ఫిల్టర్ పేపర్, ఐదు లీటర్ల క్యాన్‌లు సిద్ధంగా ఉంచాలి. అనేక చోట్ల అందుబాటులో ఉంచడం లేదు..బంక్‌కు సంబందిం చిన భూమి వివరాలు, లీజ్ అగ్రిమెంట్, పట్టణంలో అయితే మున్సిపల్ సంస్థ అనుమతులను రెవెన్యూశాఖ పరిశీలించాల్సి ఉంటుంది. అలాగే పౌరసరఫరాలశాఖ సరైన వసతులను, నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలి. అగ్నిమాపక శాఖ ప్రమాదాల నివారణ చర్యలను పరిశీలించాల్సి ఉంటుంది. ఆయా శాఖలలో సిబ్బంది కొరత నేపథ్యంలో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొరవడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ప్రారంభమైన పది పరీక్షలు

**బనగానపల్లెరూరల్,న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. విద్యార్థి దశలో ఎంతో కీలకమైన పదవ తరగతి విద్యార్థులు సంవత్సరంపాటు శ్రద్ధగా చదివి సోమవారంనాడు మొదటి పరిక్షను వ్రాశారు. బనగానపల్లె మండలంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ బాలుర పాఠశాల ధాత్రీ , ఎస్.వి చైతన్య, ప్రియదర్శిని, విజయ నికేతన్, జిల్లా పరిషత్ పాఠశాల నందివర్గం తదితర సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. మొత్తం 1554మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా అందులో 1537మంది మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మంచినీటి సౌకర్యం మరియు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయడంతోపాటు పోలీసుల కట్టుదిట్టమైన భద్రతను కూడా ఏర్పాటు చేశారు.



పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు

## మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అయిన మొదటి రోజు సోమవారం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాశాఖాధికారిణీ ఇందిరా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పది పరీక్షల కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో రామళ్ళకోట జడ్పిహెచ్‌ఎస్, వెల్దుర్తి బాలుర జడ్పిహెచ్ ఎస్, వెల్దుర్తి బాలికల జడ్పిహెచ్‌ఎస్, ఏపిఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ వెల్దుర్తి ఏ మరియు బి కేంద్రాలు ఉన్నాయన్నారు. మొదటిరోజు జరిగిన పది పరీక్షలలో 967 మందిలో 957 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారని, పది మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారన్నారు. పది పరీక్షలు వ్రాసే విద్యార్థుల సౌకర్యార్థం అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## ప్రశాంతగా మొదటి రోజు పది పరీక్షలు

**-మండలవ్యాప్తంగా మొదటిరోజు 1010 మంది విద్యార్థులకు అనుమతి.**

**-మొదటిరోజు 12మంది విద్యార్థుల గైహాజరు.**

**-మండలంలో కేంద్రంలో పరీక్ష కేంద్రాలలో పరీక్ష విధానాని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్.**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో పది పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా పరీక్ష కేంద్రాలవద్ద చేరుకున్న విద్యార్థులకు ఉదయం 9:00 పరీక్ష హల్ లోకి అనుమతించారు.మొదటి రోజు 1010 మంది విద్యార్థులకు అనుమతులుండగా 998 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 12మంది విద్యార్థులు గైహాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారిని జ్యోతి అన్నారు. పరీక్ష విధానా న్ని తనిఖీ చేయుటకు గూడూరు సివిల్ సప్లై డిటీ.కే.వి రమణతో కోడుమూరు జెడ్పి స్కూల్ హెచ్ఎం. తైమూరు పాల్గొన్నాట్టు సమాచారం.




పరీక్ష కేంద్రం వద్ద గుమ్మిగుడిన విద్యార్థులు

## ఆర్టీసీకి రూ.4.26 లక్షల ఆదాయం



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరిగిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ 33 ప్రత్యేక బస్సులు నడపడం జరిగిందని డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను నడపడం జరిగిందన్నారు. కళ్యాణోత్సవం, గరుడోత్సవం, రథోత్సవం రోజున పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరిగిందని దీని ద్వారా ఆర్టీసీకి రూ. 4.26 లక్షల ఆదాయం లభించింనట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సహకరించినందుకు డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దకడుబూరులో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ఉదయం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మందుగా విద్యార్థులు గంటలకే తమతమ హల్ టికెట్లుతో పరీక్ష కేంద్రాలు వద్దకు చేరుకున్నారు. అలాగే తమకు కేటాయించిన గదులకు విద్యార్థులను అనుమతించడం జరిగింది. ఈ పరీక్షలకు సూమారుగా 690 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును కూడా సిద్ధం చేశారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## వ్యాయామ సాధన ద్వారా ఉత్తమ ఫలితాలు



**సి.బెళగల్,మేజర్‌న్యూస్ :**మండల భవితకేంద్రంలో సోమవారం దివ్యాంగులకు ఫిజియోథెరపీ సేవలుఅందించారు.ప్రతి సోమవారం దివ్యాంగులకు మెరుగైన జీవితం అందించుటకు ఫిజియోథెరపీ సేవలలో భాగంగావ్యాయామం తోపాటు సలహాలు, సూచనలుఅందిస్తున్నారు.ఈ సందర్భంగా ఫిజియోథెరఫీ వీరేష్ మాట్లాడుతూ దివ్యాంగులకువ్యాయామ సాధనద్వారా పరిష్కారం లభిస్తుంది అని తెలిపారు. క్రమం తప్పకుండా వ్యాయామంచేయడం ద్వారా నరాలకు, ఎముకలకు, నరాలకు ఒత్తిడి తగ్గి బలం చేకూరుస్తుందని తెలి పారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఫిజియోథెరఫీ సేవలు అందించారు. ఫిజియోథెరపిస్ట్ వీరేష్, సమ్మిళిత విద్యా సమన్వయకర్త మద్దిలేటీ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు 7మంది గైర్హాజరు

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు 8మంది గైర్హజరైనట్లు పరీక్షల అధికారి శివ లక్ష్మి తెలిపారు.ఆమె మాట్లాడుతూ దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 108 మంది విద్యార్థులు భాగ్యనగరం ఉన్నత పాఠశాల నుండి 42మంది విద్యార్థులు , అమ్మిరెడ్డి నగర్ (కె.జి.బి.వి) పాఠశాల నుండి 30మంది విద్యార్థినీలు మొత్తం 187కుగాను 180 మంది పరీక్షలు వ్రాసినట్లు ఆమె తెలిపారు. మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల అధికారి జయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం





**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఉన్నత పాఠశాలలో మూడు పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ ఏర్పాటు చేసింది. మొత్తం 627 మంది విద్యార్థులకు గాను 617 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈవో లకంఠ తెలిపారు. పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభవయ్యాయి. 10 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. అయితే సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు పరుగుపరుగున వచ్చి పరీక్షకు హాజరయ్యారు. మూడు పరీక్షా కేంద్రల దగ్గర ఏలాంటి అవాంచనీయ సంఘటనల జరగకుండా ముందస్తుగా 144 సెక్షన్ ను అమలు చేసు ఉన్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గాజులదిన్నె ప్రాజెక్ట్ దగ్గర ఉన్న మోడల్ స్కూల్. జూనియర్ కళశాల వరకు విద్యార్థుల రాక పోకలకు ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. పరీక్షలు పూర్తి అయ్యాక ఎంఈవో నీలకంఠ విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షా కేంద్రంలో ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. అలాగే పరీక్షలు ఎలా వ్రాశారు. అని ఆరా తీశారు. అనంతరం పరీక్ష రాసేందుకు సమీప గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులను ఎంఈవో దగ్గర నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత బస్సును ఎక్కించారు.

## కర్ణాటక మద్యంతో నాటుసారా స్వాధీనం..



కర్ణాటక మద్యంతో ఎక్సైజ్ అధికారులు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ మచ్చా సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఆలూరు సరిహద్దు ప్రాంతమైన క్షేత్రగుడి చెక్ పోస్టు ను తనిఖీ చేసి సిఐ లలితాదేవికి,డిటీఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్,రమాదేవి,ఎస్సైలు తేజ,నవీన్ లకు పలు సూచనలు అందించారు.అలాగే ఆలూరు పట్టణంలో కర్ణాటక మద్యం 192 ప్యాకెట్లు,5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విజయ్,మాలవ్య,సోమేష్ లు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో పదవ తరగతి పరీక్షలకు 29 మంది గైర్హాజరు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలో ఆరు సెంటర్లలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు 29 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ శోభా వివేకవతి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ1366 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1337 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. అన్ని సెంటర్ల వద్ద త్రాగునీరు, వాష్ రూములు ఏర్పాటు చేశామన్నారు.

## సబార్డినేట్ కోటేశ్వరమ్మకు ఘన సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యాలయంలో సబార్డినేట్ గా పనిచేస్తున్నపి.కోటేశ్వరమ్మను శాసనసభలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో పాటు మహిళా ఎమ్మెల్యేలు శాలువా పూలమాలతో సన్మానించారు.ఏప్రిల్ నెల 30న సబార్డి నేట్ కోటేశ్వరమ్మ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియమరియు శాసనసభలో మహిళా శాసనసభ్యులందరు కలసి ఆమెకు శాలువాలతో సన్మానించి కొత్త దుస్తులు అందజేయడం జరిగింది.

## ప్రతిభా నగదు పురస్కారాలు

### పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి– బి.సి రాజారెడ్డి



మాట్లాడుతున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు ప్రశాంతంగా వ్రాయాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయని పరీక్షలు వ్రాసే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయంను వొత్తిడికి గురికాకుండా మానసిక బలమే కొండంత ధైర్యాన్నిస్తుందని పరీక్షలు వ్రాసి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. తమ తల్లిదండ్రులు కీ.శే. బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మ దంతపల జ్ఞాపకార్థం ప్రతిభా నగదు పురస్కారాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. మండలస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.50వేల నగదు బహుమతి మెమోంటో, జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 1లక్ష రూపాయలు నగదు బహుమతి, మెమోంటోను అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాస్థాయి మండల స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించి నగదు ప్రతిభా పురస్కారాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## చాగలమర్రిలో ప్రశాంతంగా ఎస్ఎస్‌సి పరీక్షలు

**18 మంది విద్యార్థులు గైర్హాజరు.**
**అరగంట ఆలస్యంగా ప్రశ్నాపత్రం పంపిణీ**





**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని జిల్లాపరిషత్ బాలుర, ఓరియంటల్ బాలికల, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పరిశీలకులు న్యామతుల్లా, అనురాధలు తెలిపారు. ఈ పరీక్షకు మండలంలోని అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల నుండి760 మంది విద్యార్థులకు గాను 18 మంది విధ్యార్థులు వివిధ కారణాల వల్ల పరిక్షకు గైర్హాజరయ్యారని వారు తెలిపారు. వారిలో భవిత శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాలున్న 8మంది దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులు దీపా, వెంకట లావణ్య, క్రిష్ణవేణి, యూనస్, ఆఫ్రీద్, ఎస్ఎండి నూర్బాష, ఎస్ఏ నజీర్ హుసేన్, చంద్రపాల్లు వారి సహాయకులతో పరీక్షలకు హాజరయ్యారన్నారు. పరీక్ష ప్రభుత్వ విద్యాశాఖ ప్రకటించిన టైం టెబుల్ ప్రకారం ఉదయం 9.30 గంటల నుండి ప్రారంభమై 12.45 గంటల వరకు నిర్వహించాల్సి ఉంది. అయితే ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 9.30 గంటలకు ఇవ్వాల్సిన ప్రశ్నా పత్రాన్ని అరగంట ఆలస్యంగా 10.00 గంటలకు విద్యార్థులకు పంపిణి చేసినట్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రైవేటు కళాశాలల మాజమాన్యం వారు ఆరోపించారు. ఈ విషయమై ఛీఫ్ సూపరింటెండెంట్ శంకుతలను పరిశీలకులు ప్రశ్నించగా ఆమే సమాధానమిస్తు, తెలుగు ప్రశ్నాపత్రాలు పాత, కొత్త శిలబస్లు ఉండటంతో వాటిని గుర్తించి వేరు చేయడంతో 10 నిమిషాలు ఆలస్యం అయ్యిందని, ఆ పది నిమిషాల సమాయాన్ని విద్యార్థులకు అదనంగా ఇచ్చామని శంకుంతలా వివిరణ ఇచ్చినట్లు తెలిపారు. ఇదే తప్పు మళ్ళి పురావృతం కకుండా చూసుకోవాలని "–పరిశీలకులు న్యామతుల్లా, అనురాధలు సూచించామన్నారు. ఈ పరీక్షల్లో144 సెక్షన్ అమల్లో ఉంది పరీక్ష కేంద్రాల వద్దఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇన్చార్జ్ ఎస్ హరిప్రసాద్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి టిడిపితోనే సాధ్యం..బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, అభివృద్ధి చెందాలన్నా అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి 2019–2024 పాలనలో పత్తికొండ నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచారన్నారు. అలాగే వెల్దుర్తి మండలంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని, ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో నియోజకవర్గం అభివృద్ధి గురించి మాట్లాడకుండా వాళ్ళ నాయకుడు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని పొగడటానికే ఆమెకు సమయం సరిపోయిందే తప్పా ఆమె ద్వారా నియోజకవర్గంతో పాటు, వెల్దుర్తి మండలంలో ఎక్కడా కూడా అభివృద్ధి లేదన్నారు. గతంలో మేము అధికారంలో ఉన్న సమయంలో వెల్దుర్తి మండలంలోని గ్రామాలలో సిసి రోడ్లు, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామే గాని, మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలన్నారు. మా ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు ఎమ్మెల్యేగా గెలిచిన తక్కువ సమయంలోనే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గరకు వెళ్ళి నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు నిత్యం కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిపై మీరు మాట్లాడే హక్కు లేదని, ఎవ్వరు అభివృద్ధి చేస్తున్నారో నియోజకవర్గ, మండల ప్రజలకు తెలుసన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలు పరిష్కరించండి..జాప్యం చేయొద్దు

(మొదటి పేజి తరువాయి)

ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 10, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 15, డిఎస్ఓకు సంబంధించి 3, ఎడి సర్వేకు సంబంధించి 2, డీఆర్డిఎ పిడి కు సంబంధించి 2, జిల్లా పరిషత్ సీఈఓ, డిఎంహెచ్ఓ, డి పి ఓ, గిరిజన సంక్షేమ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,, జిల్లా రిజిస్ట్రార్, హౌసింగ్ పిడిలకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనేవీటిని పరిష్కరించాలని కలెక్టర్అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, పరిష్కారంపై శ్రద్ధచూపాలని,జాప్యం చేయకూడదని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు..ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వేగంగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సంబంధించి కృష్ణగిరి తహసిల్దార్ వద్ద 43, కర్నూలు ఆర్డిఓ వద్ద 37, పత్తికొండ ఆర్డిఓ వద్ద 12, మద్దికెర తహసిల్దార్ వద్ద 11, ఓర్వకల్లు తహసిల్దార్ వద్ద 9 అర్జీలు పెండింగ్‌లోఉన్నాయని,అలాగేమిగిలిన మండలాల్లో కూడా సింగిల్ డిజిట్‌లో పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగాచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు.

**సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి :** సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు..మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్లి, ఆధార్ వెరిఫికేషన్ తదితర కార్యక్రమాలకు సంబంధించి ఆయా మండలాల్లో, సెక్రటేరియట్ వారీగా పెండింగ్ లో ఉన్న వివరాలపై సమీక్షించి సాయంత్రం లోపు నివేదిక అందచేయాలని ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు. ఆధార్ వెరిఫికేషన్ కు సంబంధించి 3 వేల 700 పెండింగ్ లో ఉన్నాయని, ఏ సెక్రటేరియట్ నుండి పెండింగ్ ఉన్నాయో చూసి, వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, తుగ్గలి, సి. బెళగల్, హొళగుంద మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాలపై 90 రోజుల నుండి సమీక్ష నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ కొన్ని మండలాలు వెనుకబడి ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..సచివాలయం వారీగా సమీక్షించి, మూడు నెలల్లో పురోగతి చూపకపోతే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు... మండల స్పెషల్ ఆఫీసర్ లు తరచు మండలాలకు వెళ్లి, సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో, డీపీఓ కూడా ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కొన్ని వినతులు :** చిప్పగిరి మండలం మల్లేనిపల్లి, డోనేకల్లు గ్రామాలలోని రైతులు వై ప్రసాద్, చంద్రప్ప తదితర రైతులు మేము పండించిన పంట (శనగలు, జొన్నలు) చిప్పగిరి లోని మారుతి ఫార్మ్ వేర్ హౌస్ గోడౌన్ నందు నిల్వ ఉంచుకున్నాం, కాని ఆర్య కొల్లేటర్ వేరు హౌసింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సబ్ లీజుకు తీసుకున్నారని తెలిసింది, మా ధాన్యాన్ని తీసుకొని వెళ్లడానికి వెళ్లగా మా ధాన్యం పై లోన్ ఉంది అంటూ మా ధాన్యం మాకు ఇవ్వడం లేదు, వాస్తవానికి మేము ఎలాంటి లోన్ తీసుకోలేదు,మా ధాన్యం మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

"పట్టణ పౌర సంక్షేమ సంఘం కర్నూలు" సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, కె.మధుసూదన్, ఎస్.షరీఫ్ బాషా, పి. రాజశేఖర్, తదితరులు బి ఆర్ ఎన్ రెడ్డి కాలనీలో మురుగు నీటి కాలువకు అడ్డంగా గోడ నిర్మించారు, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది చాలా దుర్వాసన ఉంది కావున చర్య తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామ నివాసి లింగమయ్య నాకు సర్వేనెంబర్ 29/లో 2 ఎకరాల పొలము గలదు ఈ భూమికి అడంగల్లు కూడా ఉన్నది కానీ ఆన్లైన్లో నమోదు చేయలేదు దయతో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

సూర్య



# ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు స్వీకరించిన 30,058 దరఖాస్తులకు గాను 27,854 ఫిర్యాదులను పరిష్కరించామని ఇందుకు సంబంధించి సంబంధిత అర్జీదారుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పరిష్కరించిన 27,854 ఫిర్యాదుదారుల నుంచి అభిప్రాయాలు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

సేకరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 2,157 దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోపు నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వే వివరాలు సేకరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 5,444 మంది మిస్సింగ్ సిటిజన్ డేటా, 195మంది ఎంప్లాయిస్ డేటా, 14,141హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ డేటా, నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్ళగడ్డ, డోన్ పట్టణ ప్రాంతాల్లోని ఎంఎస్ఎంఈ, పి4 తదితర పెండింగ్ సర్వేలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇంకా 209 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

# హొళగుందలో నేలపై పది విద్యార్థుల పరీక్షలు

- బెంచీలు లేక ఇబ్బందులు పడుతూ పరీక్షలు రాసిన విద్యార్థులు
- బెంచీలను అమ్ముకోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నా తల్లిదండ్రులు
- డిఈఒకు ఫిర్యాదు.. బెంచీలను ఏర్పాటు చేస్తామన్న ఎంఈఒ సత్యానారాయణ



**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** ఆంధ్రా రాష్ట్ర మంతంటా సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు మొదలైయ్యాయి.విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం ప్రభుత్వ ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు ముందుగానే ఏర్పాట్లు గురించి చెప్పారు.అయితే హొళగుందలో నాలుగు సెంటర్లు ఉన్నప్పటికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ,బి సెంటర్ల విద్యార్థులకు మాత్రం బెంచీలను ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చుని పరీక్షలను రాసే పరిస్థితి ఏర్పడింది.సి సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,డి సెంటర్ కస్తూరీ భా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్నప్పటికి విద్యార్థులకు బెంచీల సౌకర్యం కల్పించారు.ఉన్నత పాఠశాలలో ఉన్న ఏ,బి సెంటర్ల కలిసి 334 మంది విద్యార్థులు నేలపై కూర్చుని పరీక్షలను రాశారు.విద్యార్థులకు బెంచీల సౌకర్యం కల్పించలేకపోవడంతో విద్యార్థులు,వికలాంగుల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు.గదులను చూసి 3 గంటల సేపు విద్యార్థులు నేలపై కూర్చుని పరీక్షలను ఏలా రాయాలి అని ప్రధానోపాధ్యాయుడకి,ఉపాధ్యాయులకు కనీసం ఇంగిత జ్ఞానం ఉందానని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం చెందారు.నేలపై మీరు కూర్చుని పరీక్షలను రాస్తే తెలుస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు మండి పడ్డారు.పాఠశాలకు ఉన్న బెంచీలను టెండర్ కూడా వేయకుండా ప్రవేట్ వ్యక్తులకు అమ్మకాలు చేయడం వల్లా ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు బెంచీలు లేకుండా నేలపై కూర్చుని పరీక్షలు రాస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా విద్యాశాఖా అధికారి శ్యామూల్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.స్పందించిన ఆయన మండల విద్యాశాఖాధికారికి విద్యార్థులకు వెంటనే బెంచీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మండల విద్యాశాఖాధికారి..1 సత్యానారాయణ మాట్లాడుతు ప్రవేట్ పాఠశాలల ద్వారా బెంచీలను తెప్పించి 19వ తేదిన జరిగే పరీక్షలకు విద్యార్థులకు సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు.

## ప్రజా సమస్యలను చట్ట పరిధిలో న్యాయం చేస్తాం



ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేధికలో వచ్చిన అర్జీలను విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. సోమవారం స్థానిక బొమ్మలసత్రంలోని పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుంచి 72 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిస్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని పోలీసులకు సూచించారు. నిర్ణిత గడువులోపు పరిష్కరించాలని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీసు, డీఎస్పీ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేధికలో ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. ఎస్పీతో పాటు సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై విచారణ జరిపి సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 115 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. భాదితుల ఫిర్యాదులు డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న వెంకటరత్నం సిసి స్కీంల పేరు చెప్పి ఎక్కువ డబ్బులు వస్తాయని మోసపూరిత మాటలు చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేశారని హాలహర్వికి చెందిన శీలం నాగమ్మ ఫిర్యాదు చేశారు. పిల్లల చదువు కోసం చీటీలు వేసి దాచుకున్న డబ్బులు ఇవ్వకుండ తప్పించుకుని తిరుగుతున్న జొహరాపురం గ్రామానికి చెందిన మహమ్మద్‌పై చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ గృహాలకు చెందిన రామచంద్రుడులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి విల్లు విద్య పోటీలకు జిల్లా క్రీడాకారులు

**– పథకాలే లక్ష్యంగా రాణించండి : జిల్లా ఎస్పీ**




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 23,24వ తేదీల్లో గుంటూరులో జరగబోయే జాతీయ స్థాయి విల్లు విద్య పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు పార్థచంద్ర,కియాన్, నేహల్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విల్లు విద్యా సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2022లో తాను మన్యం జిల్లా తరుపున కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలే లక్ష్యంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విల్లు విద్యాసంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, కోచ్ వంశీకృష్ణ, సునీల్ శెట్టి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**– గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు**



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తొలిరోజు పరీక్ష కావడంతో తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని పరీక్ష కేంద్రాలకు వచ్చారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30గంటలకే చేరుకున్నారు. 9గంటలకు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లోపలికి అనుమతించలేదు. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆల్‌దబెస్ట్ చెప్పారు. మండల వ్యాప్తంగా పరీక్షలకు ఏర్పాటు చేసిన ఐదు పరీక్ష కేంద్రాలలో 935మంది విద్యార్థులకుగాను మొదటిరోజు 925మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా 10మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమలుపరిచి ఎస్ఐ సునీల్ కుమార్ పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## మధ్యవర్తిత్వం పై న్యాయవాదులకు శిక్షణ

**కల్లూరు,మేజర్‌న్యూస్ :** మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ కల్పించినట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా జడ్జి కబర్థి తెలిపారు. సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సేవా సదన్‌లో శిక్షణ తరగతులను జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం హైకోర్టు,అన్ని జిల్లా కోర్టులలో కోర్టు ఆదేశాల ప్రకారం మధ్యవర్తిత్వం ప్రవేశపెట్టాలని తీర్మాణించిందన్నారు. అందులో భాగంగా ఈ నెల 17నుండి 21వరకు న్యాయవాదులు,ఎన్‌జీఓలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కల్పించేందుకు కేరళ నుండి సురేష్,జ్యోతి గోపినాథన్‌లు శిక్షకులుగా వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట లీలా శేషాద్రి,ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వళన చేస్తున్న జడ్జి కబర్థి

## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన ఎస్సై



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు సోమవారం వెల్దుర్తి ఎస్సై అశోక్ పట్టణ సమీపంలోని రామళ్ళకోట రోడ్డులో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలయోగి బాలికల గురుకుల పాఠశాల నందు సుమారు 400ల మంది విద్యార్థినీ, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు.